

బీజేపీ నాయకుడిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న లక్ష్మీనరసింహారావు

## బీఆర్ఎస్‌లోకి చేరికల వెల్లువ

గణపురం, అక్టోబర్ 31 : బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పత్యం శివ తన అనుచరులు పాలకుర్తి భరత్, కెంబార్తి సదయ్య, ఉప్పు సత్తయ్యతో కలిసి మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర చేసిన అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరామని, ఆయన గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్, గుర్రం తిరుపతి గౌడ్, మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, చందర్, శ్రీను, సురేశ్, చింటు, సాయి, శ్రీనివాస్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కాళేశ్వరం, అక్టోబర్ 31 : కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డాక్టర్ ఉమాదేవి, సిబ్బంది ఇమ్రాన్, నీరజ, కీర్తి, సమ్ము, రాజా రమణయ్య తదితరులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ పాలన మెచ్చే చేరికలు

- నాగజ్యోతి గెలుపు తథ్యం
- రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి



పాల్‌సాబ్‌పల్లిలో మాట్లాడుతున్న రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి

ములుగురూరల్, అక్టోబర్31 : సీఎం కేసీఆర్ పాలనను మెచ్చే ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని పాల్‌సాబ్‌పల్లిలో కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన సుమారు 200 మంది బీఆర్ఎస్‌లో చేరగా సతీశ్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్ని విషయాల్లో తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని తెలిపారు. రెండు సార్లు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు పగటి వేషగాళ్ల మాదిరి గ్రామాల్లో తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఓట్ల కోసం పాకులాడుతున్నారన్నారు. వారి మాటలను నమ్మవద్దని ప్రజలను కోరారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ములుగులో లేకున్నా ఇక్కడి ప్రజలపై ప్రేమతో సీఎం కేసీఆర్ ములుగును జిల్లా చేయడంతో పాటు మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ చేశారని తెలిపారు. ములుగులో 300 పడకల దవాఖాన నిర్మాణం, మెడికల్ కళాశాల మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ గ్రామంలో చూసినా, ఏ వాడలో చూసినా సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధే కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నదన్నారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న బడే నాగజ్యోతిని ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. నిరుపేద అయిన నాగజ్యోతి గెలుపు ప్రతి ఇంటి గెలుపు అని తెలిపారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకోవడం తప్ప ఏమీ లేదని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలు మెచ్చిన పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, నూనవత్ మహేష్‌నాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, నాయకులు వేములపల్లి భిక్షపతి, సానికొమ్ము రమేశ్‌రెడ్డి, దొడ్డిపల్లి రఘుపతి, గరిగె రఘు, గజ్జి నగేశ్, మేర్గు సంతోష్, హాజార్, నాజర్ ఖాన్, రాజాహుస్సేన్, దూడబోయిన శ్రీనివాస్, అనుముల సురేశ్, మంకిడి పూర్ణ, మహేందర్, రాజు, శరత్, యశ్వంత్, మహిళా నాయకురాలు లక్ష్మి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న లక్ష్మీనర్సింహారావు

## నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- పార్టీ ములుగు అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు
- బీఆర్ఎస్‌లో వంద మంది చేరిక

ఏటూరునాగారం, అక్టోబర్ 31 : ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని నందమూరి నగర్‌లో కాంగ్రెస్‌కు చెందిన వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్తున్న ఆరు గ్యారెంటీలను ఇతర రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడంలేదని, తెలంగాణ రాష్ట్రంలో ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ప్రజలను మభ్య పెట్టేందుకు ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారన్నారు. 8 వార్డులో జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేరికలు, ప్రచార కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, జాడి భోజారావు, కుమ్మరి చంద్రబాబు, ఉమ్మగాని యాకయ్య, చీర్ల వెంకటరెడ్డి, మెరుగు వెంకటేశ్వర్లు, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ విజయ, అంతటి నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ పాల్గొన్నారు.

## బ్యాంకర్లు సహకరించాలి

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 31 : ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం బ్యాంకర్లతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అడ్డుకోవడానికి బ్యాంకర్లు బాధ్యతగా సహకరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికల నియామవళి అమల్లో ఉన్నందున బ్యాంకుల్లో పెద్ద మొత్తంలో జరిగే నగదు ఉపసంహరణలపై నిఘా ఉంటుందని, అనుమానాస్పద బ్యాంకు అకౌంట్లపై బ్యాంకర్లు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ రాములు, చిట్యాల, భూపాలపల్లి సీఐలు వేణు చందర్, రాం నర్సింహారెడ్డి, పోలీస్ అధికారులు సూర్యప్రకాశ్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే హత్యాయత్నం

మల్హర్, అక్టోబర్ 31 : ఓటమి భయంతోనే దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేశారని మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్క ప్రకాశ్‌రావు అన్నారు. కొయ్యూరు, తాడిచర్లలో వారు మంగళవారం వేర్వేరుగా మాట్లాడుతూ రాష్ట్రంలో అమలువుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతుంటే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హత్యా రాజకీయాలు చేయడం నీచమన్నారు. వారి వెంట గోనె శ్రీనివాసరావు, బూడిద మల్లేశ్, జాగిరి హరీశ్, కోట రవి, తాజుద్దీన్, యాదగిరిరావు, సమ్మయ్య, బాపు, శ్రీను ఉన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

**భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 31 : నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందని, 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నామన్నారు. క్రిమినల్ కేసులున్న అభ్యర్థులు నామినేషన్ గడువు ముగిసిన తర్వాత నాలుగు రోజులకు ఒకసారి, 5 నుంచి 8 రోజుల మధ్య రెండోసారి, 9 నుంచి ప్రచారానికి చివరి తేదీలోపు మూడోసారి పత్రిక ప్రకటనలు జారీ చేయాలన్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే సమయంలో ఆర్వో కార్యాలయానికి 200 మీటర్ల లోపు ఎలాంటి ర్యాలీలు చేయడానికి వీలు లేదని, ఐదుగురు వ్యక్తులకు మాత్రమే గదిలోకి అనుమతి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు. సమావేశంలో ఆర్డీవో రమాదేవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### *పోలింగ్ అధికారులదే కీలక పాత్ర*

అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి స్కూల్, భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పాటించాల్సిన విధులపై మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ పోలింగ్‌కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజు అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులను స్పష్టంగా తెలుసుకోవాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన ప్రతి విషయాన్ని బుక్‌లెట్ రూపంలో అందించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డీఈవో ఎన్ రాంకుమార్, నోడల్ ఆఫీసర్, డీపీవో ఆశాలత, డీఎఫ్‌వో అవినాశ్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

CHANGE OF NAME

I, **LAKSHMI SUNITHA DEVI** (New Name), previously called **SUNITHADEVI G** (Old Name), and residing at H.No. 9-18, Kothapally, Regonda, Jayashankar Bhupalpally District, T.S, India and solemnly declare.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565